గురువారం
16 ఏప్రిల్ 2026
సంపుటి: 18 సంచిక:90
పేజీలు : 04, వెల రూ. 2రూ/
ఎడిటర్ : మజ్జి శివ కుమార్..

Published by:Vizianagaram, Visakhapatnam, Srikakulam, Parvathipuram manyam, Anakapalli, Kurnool, Alluri, Guntur, Vijayawada, East & West Godavari, Tirupathi, Hyderabad

www.prajaswamyamtelugudaily.com

స్థాపితం : 2008

# ప్రజాస్వామ్యం

తెలుగు దినపత్రిక

PRAJASWAMYAM TELUGU DAILY (ANDHRA & TELANGANA)

RNI No. APTEL/2008/24928Postal Registration No.: VZM/22/2020-2022 Period of Renewal


## జనగణనకు సర్వం సిద్ధం

-- నేటి నుంచి గృహ గణన

-- డైరెక్టరు జె నివాస్




2లో

## సముద్రంలో పడవ బోల్తా

-- 250 మంది గల్లంతు



అండమాన్ : అండమాన్ సముద్రంలో ఘోర ప్రమాదం జరిగింది. దక్షిణ బంగ్లాదేశ్‌లోని టెక్నాఫ్ నుంచి బయలుదేరిన పడవ మలేషియాకు వెళ్తుండగా, సముద్రంలో పడవ బోల్తా పడటంతో 250 మంది గల్లంతయ్యారు. రోహింగ్యా శరణార్థులు, బంగ్లాదేశ్ జాతీయులు ఈ పడవలో ఉన్నారు. రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. ఈ ప్రమాదంపై ఐక్యరాజ్యసమితి శరణార్థుల హైకమిషనర్, ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ సంయుక్త ప్రకటన విడుదల చేసింది. ఈ పడవ దక్షిణ బంగ్లాదేశ్‌లో టేక్‌నాఫ్ ప్రాంతం నుంచి ఈ నెల 4న బయలుదేరినట్లు తెలిపింది. కాక్స్ బజార్‌లోని శరణార్థులు మలేషియాకు వలస వెళ్తుండగా ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకున్నట్లు పేర్కొంది. 2017లో మయన్మార్ సైన్యం మారణహోమం నేపథ్యంలో అక్కడి నుంచి తప్పించుకునేందుకు లక్షలాది రోహింగ్యాలు బంగ్లాదేశ్‌కు తరలిపోయారు. దీంతో కాక్స్ బజార్‌లో శరణార్థి శిబిరాలు కిక్కిరిసిపోయాయి. అయితే, ఇటీవల ఇక్కడి పరిస్థితులూ క్షీణించడంతో వీరంతా ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయేందుకు వలసబాటపడుతున్నారు.

# జనాభా లెక్కైతే 11 రాష్ట్రాలకు లబ్ధి


### 8 రాష్ట్రాలు నష్టపోయే అవకాశం-ప్రతి రాష్ట్రంలో 50% అంటున్న కేంద్రం..

### అలా అయితే నైష్పత్తిక వాటాలో మార్పుండదు-నియోజకవర్గాల పునర్విభజన ప్రభావం

న్యూఢిల్లీ : గురువారం పార్లమెంట్ సమావేశంలో ప్రవేశపెట్టే రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు, నియోజకవర్గాల పునర్విభజన బిల్లు పేర్కొంటున్నట్లుగా లోక్‌సభలో సీట్ల సంఖ్యను 850కి పెంచి, 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకుని ప్రతిపాదిత నియోజకవర్గాల పునర్విభజన చేసి సీట్లను కేటాయించినట్లైతే భారతదేశ రాజకీయ మ్యాప్ చాలా మార్పులకు లోనవుతుంది. ప్రధానంగా ఉత్తర భారతంలోని హిందీ మాట్లాడే రాష్ట్రాలు లబ్ధి పొందుతాయి. మరోవైపు దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాలు ఎక్కువ సీట్లను కోల్పోయే ప్రమాదం వుందిగురువారం నుండి జరగనున్న పార్లమెంట్ సమావేశాల్లో ప్రధానంగా మూడు అంశాలు చోటు చేసుకోనున్నాయి. 1) లోక్‌సభ స్థానాలను 543నుండి 850కి పెంచడం (వీటిలో రాష్ట్రాలకు 815, కేంద్రపాలిత ప్రాంతాలకు 35). 2) సీట్ల కేటాయింపును 1971నాటి జనాభా లెక్కలతో ముడిపెట్టిన రాజ్యాంగపరమైన స్తంభనను తొలగించి ఆ స్థానంలో

వివరాలు2లో..





## పోలవరంకు మహర్దశ

- చంద్రబాబు ప్లాన్ అదుర్స్..!!

అమరావతి,:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు మోక్షం కల్పించే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వేగంగా అడుగులు వేస్తున్నారు. బుధవారం అమరావతిలోని తన క్యాంప్ కార్యాలయంలో జలవనరుల శాఖ అధికారులతో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా జూన్ నెలాఖరు నాటికి వెలిగొండ స్టేజ్-1 పనులను పూర్తి చేయాలని అధికారులకు డెడ్ లైన్ విధించారు.పోలవరం.. పర్యాటక స్వర్గధావపోలవరం ప్రాజెక్టు కేవలం సాగునీటి ప్రాజెక్టుగానే కాకుండా, ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.ప్రాజెక్టు పరిసరాల్లో అంతర్జాతీయ స్థాయి హోటళ్లు, షాపింగ్ ఏరియాలు, సుందరీకరణ పనులు చేపట్టాలని సూచించారు.పోలవరం నుండి పాపికొండలు, భద్రాచలం వరకు బోటింగ్ సౌకర్యాలు కల్పించాలని, స్పోర్ట్స్ థీమ్స్ మరియు ఫారెస్ట్ అట్రాక్షన్లతో పర్యాటకులను ఆకట్టుకోవాలని ఆదేశించారు.రాబోయే గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్టును సిద్ధం చేయడమే లక్ష్యంగా పెట్టుకోవాలని స్పష్టం చేశారునదుల అనుసంధానం - ఉత్తరాంధ్ర ప్రాజెక్టులుఉత్తరాంధ్ర ప్రాధాన్యతను

వివరాలు2లో..

## నిప్పుల కొలిమిలా ఏపి

రికార్డు స్థాయిలో ఎండలు ..!



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రస్తుతం భానుడి భగభగలకు విలవిలలాడుతోంది. గత కొన్ని రోజులుగా ఉష్ణోగ్రతలు గంటగంటకూ పెరుగుతూ సామాన్యులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతం నిప్పుల కొలిమిని తలపిస్తోంది. నిన్న వైఎస్ఆర్ కడప జిల్లా ఒంటిమిట్టలో ఏకంగా 45 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదైందంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ వేడి గాలుల ప్రభావం కేవలం ఒక్క జిల్లాకే పరిమితం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తోంది.47 డిగ్రీల దిశగా రాయలసీమ.. వాతావరణ శాఖ హెచ్చరికరాబోయే 24 గంటలు రాష్ట్రానికి అత్యంత కీలకం

వివరాలు2లో..

## 'డీలిమిటేషన్'ను వ్యతిరేకిస్తాం

- మహిళా రిజర్వేషన్‌కు ఓకే... ఇండియా వేదిక నిర్ణయం



న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకువస్తున్న డీ లిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) బిల్లును వ్యతిరేకించాలని ఇండియా వేదిక పార్టీలు నిర్ణయించాయి. రాజ్యసభలో ప్రతిపక్షనేత,ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో బుధవారం సాయంత్రం ఇండియా వేదిక పార్టీ నేతల సమావేశం జరిగింది. వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికలతో పాటు, డీ లిమిటేషన్, మహిళారిజర్వేషన్ల బిల్లు అంశాలను చర్చించాయి. ఎన్నికల కోడ్ ఉల్లంఘించి కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లులను తీసుకువస్తున్నట్లు సమావేశంలో నేతలు అభిప్రాయపడ్డారు. అనంతరం మల్లికార్జున ఖర్గే మీడియాతో మాట్లాడుతూ డీ లిమిటేషన్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఆ బిల్లుకు వ్యతిరేకంగా ఇండియా వేదిక పార్టీలు పార్లమెంటులో ఐక్యంగా పోరాడుతాయని చెప్పారు. కనీసం జనగణన కూడా పూర్తి చేయకుండా కేంద్ర ప్రభుత్వం నియోజకవర్గాల పునర్ విభజన నిర్ణయం తీసుకుందని అన్నారు. తొలుత జనగణన పూర్తి చేయాలని, కొత్త జనాభా లెక్కల ఆధారంగానే డీ లిమిటేషన్ ప్రక్రియ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అదేసమయంలో మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఇండియా వేదిక అనుకూలంగా ఉందని, దానిని వ్యతిరేకించడం లేదని అన్నారు. అయితే, మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్రం తీసుకువస్తున్న తీరు సరికాదని చెప్పారు. రిజర్వేషన్ బిల్లుకు డీలిమిటేషన్‌ను ముడిపెట్టి కేంద్రం రాజకీయ కుతంత్రాలు చేస్తోందని విమర్శించారు. రాజ్యాంగంలోని అధికారాలన్నింటినీ కార్యనిర్వాహక వర్గం తీసుకుంటోందన్నారు. కేవలం ప్రతిపక్ష పార్టీలను

వివరాలు2లో..

# తెదేపా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేశ్

అమరావతి: తెదేపా కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా మంత్రి నారా లోకేశ్‌ను ప్రకటించింది. తెదేపా ఏపీ అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాస్ కొనసాగనున్నారు. పొలిటిబ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీలను ఈ మేరకు పార్టీ ప్రకటిం చింది. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శులుగా రామ్మోహన్ నాయుడు, బైరెడ్డి శబరి, రాజేశ్ కిలార్‌లను పార్టీ నియమించింది సీనియర్లకు గౌరవమిస్తూ.. కొత్తవారికి అవకాశాలు కల్పిస్తూ.. సామాజిక కోణంలో నూతన కమిటీల కూర్పు జరిగింది. విధేయత, కష్టపడే తత్వం, అనుభవం లెక్కించి అధిష్ఠానం పదవులు ఇచ్చింది. నామినేటెడ్ పదవుల్లో అవకాశాలు రాని వారికి పార్టీ పదవుల ద్వారా న్యాయం కల్పించింది. అన్ని సమీకరణాలు బేరీజు వేసుకుని కమిటీల కూర్పుపై పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు కసరత్తు చేశారు. 29 మందితో పొలిట్ బ్యూ రో, 31 మందితో జాతీయ కమిటీ, 185 మందితో రాష్ట్ర కమిటీ కూర జాతీయ ప్రధాన కార్యద ర్శులు-3, జాతీయ ఉపాధ్యక్షులు-18, జాతీయ అధికార ప్రతినిధులు- రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు-7, రాష్ట్ర ఉపాధ్యక్షులు-16, రాష్ట్ర అధికార ప్రతినిధులు-14, రాష్ట్ర జోనల్

వివరాలు2లో..



## బాలికలదే హవా

-- ఇంటర్ ఫలితాలు విడుదల

-- కృష్ణా ఫస్ట్, అన్నమయ్య లాస్ట్

-- మే 21 నుంచి సప్లిమెంటరీ

-- ఫీజు గడువు ఏప్రిల్ 27 వరకు

అమరావతి : ఇంటర్మీడియేట్ ఫలితాల్లో బాలికలు మరోసారి తమ సత్తా చాటారు. ఈ సారి కూడా బాలికలే హవానే కొనసాగింది. ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాల్లో బాలుర కంటే బాలికలే



వివరాలు2లో..

## అమర్‌నాథ్ యాత్రకు

## నమోదులు ప్రారంభం



2లో

# నిప్పుల కొలిమిలా ఏపి

మొదటి పేజీ తరువాయి


కానున్నాయి. రాయలసీమ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగి, నేడు 47 డిగ్రీల మార్కును కూడా దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. కేవలం రాయలసీమలోనే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 262 మండలాల్లో 40 డిగ్రీల కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఆకాశం నుంచి నిప్పులు కురుస్తున్నాయా అన్నట్లుగా ఎండ తీవ్రత ఉండటంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు.ప్రాంతాల వారీగా ఉష్ణోగ్రతల విశ్లేషణ ...గత 24 గంటల గణాంకాలను పరిశీలిస్తే .... రాయలసీమ జిల్లాల్లో పాదరసం 43 నుండి 45 డిగ్రీల మధ్య తారాస్థాయికి చేరింది. కోస్తా ఆంధ్ర జిల్లాల్లో కూడా పరిస్థితి ఏమీ తక్కువ లేదు, అక్కడ 41 నుండి 43 డిగ్రీల మేర సెగలు పుడుతున్నాయి. ఇక ఉత్తరాంధ్ర జిల్లాల్లో సాధారణంగా ఎండ తక్కువగా ఉంటుందని భావిస్తారు, కానీ అక్కడ కూడా 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతూ ప్రజలను ఆశ్చర్యానికి, ఆందోళనకు గురిచేస్తున్నాయి. పెరిగిన గాలిలోని తేమ వల్ల ఉక్కపోత కూడా తోడవ్వడం జనాన్ని మరింత ఇబ్బంది పెడుతోంది.మధ్యాహ్నం పూట బయటకు రావద్దు : అధికారుల సూచతీవ్రమైన ఎండల నేపథ్యంలో ఆరోగ్య శాఖ, వాతావరణ విభాగం ప్రజలకు కీలక సూచనలు జారీ చేశాయి. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు ఎండ తీవ్రత గరిష్టంగా ఉంటుంది కాబట్టి, అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని కోరుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలు ఈ వేడి గాలుల (వడగాల్పులు) బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు. అజాగ్రత్తగా ఉంటే వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందని వైద్యులు సూచిస్తున్నారుముందు జాగ్రత్తలు.. తీసుకోవాల్సిన చర్యలు ...ఎండల నుంచి ఉపశమనం పొందడానికి, శరీరాన్ని డీహైడ్రేషన్ బారి నుండి కాపాడుకోవడానికి తగినంత నీరు తాగడం ఉత్తమం. బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపీ ధరించడం లేదా తలకు రుమాలు కట్టుకోవడం మంచిది. మజ్జిగ, కొబ్బరి నీళ్లు వంటి సహజ పానీయాలను ఆహారంలో భాగంగా చేసుకోవాలి. ఈ భీకరమైన ఎండల తీవ్రత తగ్గే వరకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, ప్రభుత్వం ఇచ్చే సూచనలను పాటించడం ద్వారా ఆరోగ్య క్షేమంగా ఉండవచ్చు.

# పోలవరంకు మహర్దశ

మొదటి పేజీ తరువాయి

వివరిస్తూ.. వంశధార–నాగావళి నదుల అనుసంధానాన్ని ఈ ఏడాది డిసెంబర్ నాటికి, నాగావళి–చంపావతి అనుసంధానాన్ని జూలై నాటికి పూర్తి చేయాలని ముఖ్యమంత్రి గడువు విధించారు. శ్రీకాకుళం జిల్లాలోని అత్యంత ప్రతిష్ఠాత్మకమైన నేరడి బ్యారేజీ పనులకు అడ్డంకులు తొలగిన నేపథ్యంలో, వెంటనే టెండర్లు పిలవాలని ఆదేశించారు. తారకరామ, మహేంద్రతనయ, తోటపల్లి బ్యారేజీ వంటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ఏం చేస్తున్నారు, ఇక సిద్ధంగా ఉండండి – తేల్చి చెప్పిన చంద్రబాబు..!!పెరిగిన భూగర్భ జలాలురాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల భూగర్భ జలాల లభ్యత గణనీయంగా పెరిగిందని సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు.గత ఏడాదితో పోలిస్తే భూగర్భ జలాలు 12 టీఎంసీలు పెరిగి, ప్రస్తుతం 625 టీఎంసీలకు చేరుకున్నాయి.రాష్ట్రవ్యాప్తంగా సగటున 0.79 మీటర్ల మేర భూగర్భ జల మట్టం పెరిగింది.సుమారు 5,697 గ్రామాలలో కేవలం 8 మీటర్ల లోతులోనే నీరు అందుబాటులో ఉండటం శుభపరిణామమని సీఎం పేర్కొన్నారరాయలసీమకు ఊంశ్రీశైలం బ్యాక్ వాటర్ నుండి మాల్యాల లిఫ్ట్ ద్వారా ఇప్పటికే 52 టీఎంసీల నీటిని రాయలసీమకు మళ్లించినట్లు అధికారులు నివేదించారు. హంద్రీ–నీవా, చింతలపూడి ఎత్తిపోతల పథకం, వరికపుడిశెల వంటి ప్రాజెక్టుల పురోగతిని కూడా సీఎం ఈ సందర్భంగా సమీక్షించారచంద్రబాబుకు జాతీయ పార్టీ నేత సవాల్: మణిపూర్ లా తయారవుతాయిరాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని, జలవనరుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించకూడదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అటు పోలవరాన్ని పర్యాటక హబ్‌గా మార్చడం, ఇటు వెలిగొండ వంటి ప్రాజెక్టులను పూర్తి చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్ జలవనరుల రంగంలో సరికొత్త చరిత్ర సృష్టించబోతోందని ఈ సమావేశం ద్వారా స్పష్టమవుతోంది.

## అమర్‌నాథ్ యాత్రకు నమోదులు ప్రారంభం



అమర్‌నాథ్: హిమాలయాల్లో దక్షిణ కశ్మీర్ పరిధిలోకి వచ్చే అమర్‌నాథ్ యాత్ర–2026 కోసం నమోదు ప్రక్రియ బుధవారం నుంచి అధికారికంగా ప్రారంభమైంది. ఈ యాత్ర జులై 3 నుంచి మొత్తం 57 రోజులపాటు కొనసాగి ఆగస్టు 28న రక్షాబంధన్ సందర్భంగా ముగియనుంది. నమోదుకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రెండు విధానాలనూ అందుబాటులో ఉంచారు. శ్రీ అమర్‌నాథ్ ష్రైన్ బోర్డు అధికారిక వెబ్‌సైటు ద్వారా ఆన్‌లైనులో నమోదు చేసుకోవచ్చు. అదేవిధంగా దేశవ్యాప్తంగా 556 గుర్తింపు పొందిన బ్యాంకు శాఖల్లో నమోదుకు సదుపాయం కల్పించారు. ఎస్‌బీఐ, పంజాబ్ నేషనల్ బ్యాంకు, యెస్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు బ్యాంకులు ఈ సేవలు అందిస్తున్నాయి. సంక్రాంతి నుంచి హరిద్వార్ అర్ధ కుంభమేళా: ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ పుణ్యక్షేత్రంలో వచ్చే ఏడాది జరగనున్న అర్ధ కుంభమేళా తేదీలను అధికారులు ప్రకటించారు. 2027 జనవరి నుంచి ఏప్రిల్ వరకు ఈ మేళా కొనసాగుతుందని అధికారులు తెలిపారు. జనవరి 14న మకర సంక్రాంతితో తొలి స్నాన వేడుక మొదలవుతుంది.

# జనాభా లెక్కైతే 11 రాష్ట్రాలకు లబ్ధి

మొదటి పేజీ తరువాయి

సాధారణ చట్టం ద్వారా జనాభా లెక్కలను ప్రాతిపదికగా ఎంచుకునేందుకు పార్లమెంట్‌ను అనుమతించే ఒక ఫార్ములాను ప్రవేశపెడుతుంది. 3) తాజాగా ప్రచురితమైన జనాభా లెక్కలు అంటే 2011 జనగణను ఉపయోగించు కునేలా నియోజకవర్గాల పునర్విభజన కమిషన్‌ను నియమిస్తుంది. ఆ కమిషన్ సరిహద్దులను పునర్నిర్వచించి, సీట్లను తిరిగి కేటాయిస్తుంది. నారీ శక్తి వందన్ అభియాన్, 2023 కింద మహిళా రిజర్వేషన్‌ను అమల్లోకి తీసుకురావడమే ఈ చర్యల ప్రధాన ఉద్దేశ్యమని ప్రభుత్వం చెబుతోంది. 'ప్రొ రేటా బేసిస్' పై దక్షిణాది రాష్ట్రాలు ఒక్క సీటును కూడా కోల్పోవని గతేడాది ఫిబ్రవరిలోనే హోం మంత్రి అమిత్ షా కోయంబత్తూరులో చెప్పారు. 'దేశవ్యాప్తంగా దామాషా పెరుగుదల వుంటుంద'ంటూ దక్షిణాది రాష్ట్రాల ఆందోళనలన్నీ సిల్లీగా వున్నాయని ఈ నెల 13న వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ కూడా వ్యాఖ్యానించారు.అయితే, ప్రస్తుతమున్న సీట్ల నిష్పత్తులకు హామీ కల్పించే యంత్రాంగమేదీ బిల్లుల్లో లేదు. జనాభా నిష్పత్తికి తగినట్లుగా సీట్ల కేటాయింపు వుంటుందని, ఒకేరీతిన శాతం పెంపు వుండ దని పేర్కొంటున్న 81(2)(ఎ) అధికరణ ఎలాంటి మార్పులకు లోనవడం లేదు. తాజాగా అందుబాటులో వున్న జనాభా లెక్కలంటే 2011 నాటి జనగణన ఆధారంగా నియోజవకర్గాల పునర్విభజన జరగబోతోందిఎవరికి లాభం, ఎవరికి నష్టదామాషా పెరుగుదలతో పోలిస్తే అత్యధికంగా సీట్లు లాభ పడేది ఐదు రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు. అవి ఉత్తర ప్రదేశ్ (13), బీహార్ (10), రాజస్థాన్ (8), ఢిల్లీ (5), మధ్య ప్రదేశ్ (5). ఇవన్నీ హిందీ భాషా రాష్ట్రాలే.అధికంగా సీట్లు కోల్పోయే ఐదు రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో తమిళనాడు (–11), కేరళ(–8 ), ఆంధ్రప్రదేశ్ (–5 ), ఒరిస్సా (–3), దాద్రా నాగర్ హవేలీ, డామన్ డయ్యూ (–3 ). వున్నాయి. వీటిలో నాలుగు దక్షిణ లేదా తూర్పు ప్రాంతంలో వున్నాయిప్రాంతీయ దృశప్రాంతాలవారీగా చూసినపుడు ఈ నమూనా లేదా ధోరణి చాలా స్పష్టంగా కనిపిస్తుంది. 850సీట్లు గల లోక్‌సభలో హిందీ భాషా రాష్ట్రాల (యుపి, ఎంపి, బీహార్, రాజస్థాన్, హర్యానా, చత్తీస్‌ఘడ్, ఉత్తరాఖండ్, కేంద్రపాలిత ప్రాంతమైన ఢిల్లీ) వాటా 38.1శాతం నుండి 43.1శాతానికి పెరుగుతుంది. అంటే ఐదు పర్సంటేజ్ పాయింట్లు పెరుగుతాయి. అదే సమయంలో దక్షిణాది వాట 24.3 శాతం నుండి 20.7శాతానికి పడిపోతుంది. అంటే 3.6పర్సంటేజ్ పాయింట్లు తగ్గుతాయి. ఇక ఈశాన్య ప్రాంత వాటా 4.4 శాతం నుండి 3.8శాతానికి పడిపోగా, తూర్పు రాష్ట్రాల వాటా 14.4శాతం నుండి 13.7శాతానికి తగ్గుతుంది. పశ్చిమ ఉత్తర ప్రాంత హిందీయేతర రాష్ట్రాల్లో ఎలాంటి మార్పు వుండదఇక సీట్ల పరంగా చెప్పాలంటే, హిందీ హార్ట్‌ల్యాండ్‌కు 159 స్థానాలు అధికంగా వస్తాయి. (ప్రస్తుతమున్న 207తో పోలిస్తే ఇది 77శాతం ఎక్కువ), అదే సమయంలో దక్షిణాది రాష్ట్రాలు కేవలం 44సీట్లు అధికంగా పొందుతాయి. (ప్రస్తుతమున్న 132తో పోలిస్తే 33శాతం ఎక్కువ), ఈశాన్య ప్రాంత పెరుగుదల కూడా 33శాతంగానే వుండనుంది.జనాభా తగ్గుదలకు తీసుకున్న చర్యలే కారణఈ అసమానతలకు మూలాలు తాజా సంతానోత్పత్తి డేటాలో కనిపిస్తున్నాయి. అయిదు దక్షిణాది రాష్ట్రాలకు సంబంధించిన సంతానోత్పత్తి రేట్లు 1.5 నుండి 1.8మధ్యనే వున్నాయి. మిగిలిన రాష్ట్రాల్లో ప్రామాణిక మార్క్ 2.1 దాటి నమోదయ్యాయి. ఆరోగ్యం, విద్య, కుటుంబ నియంత్రణ వంటి రంగాలపై నిధులు ఖర్చు చేసిన రాష్ట్రాలు పార్లమెంటరీ స్థానాలు కోల్పోతుండగా, ఈ సూచికలను ఏమాత్రమూ పట్టించుకోకుండా వ్యవహరించిన రాష్ట్రాలు అత్యధికంగా లాభాలు పొందుతున్నాయితమిళనాట ప్రతి ఇంటా నల్ల జెండా ఎగరేయండినియోజకవర్గాల పునర్విభజనకు ప్రతిపాదిత సవరణను 'కుట్ర'గా తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ విమర్శించారు.

# 'డీలిమిటేషన్'ను వ్యతిరేకిస్తాం

మొదటి పేజీ తరువాయి

అణచివేయడానికే కేంద్ర ప్రభుత్వం ఇలా చేస్తోందన్నారు. 'డీలిమిటేషన్‌కు సంబంధించి జనాభా గణన అంశంపై స్పష్టత లేదు. రాజ్యాంగంలోని అన్ని హక్కుల్ని తీసేసుకుంటున్నారు. ఇప్పటికే అస్సాం, జమ్ము కాశ్మీర్‌లో ఈ విషయంలో మోసం చేశారు. ప్రతిపక్షంగా మేం ఐక్యంగా ఉన్నాం' అని ఖర్గే అన్నారు. ' మహిళా రిజర్వేషన్‌కు స్థిరంగానే మద్దతు ఇస్తూనే ఉన్నాము. 2010, 2023లో రాజ్యాంగ సవరణను ఏకగ్రీవంగా ఆమోదించాం. దీనిని ఒక రాజకీయ సాధనంగా ఉపయోగించకండి అన్నదే మా డిమాండ్. డీలిమిటేషన్ విషయంలో ప్రభుత్వం కుతంత్రాలు పన్నుతోంది. దీనిని వ్యతిరేకించాలని ఐక్యంగా నిర్ణయించాం' అని ఖర్గే చెప్పారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, నిలోత్పల్ బసు (సిపిఎం), తేజస్వి యాదవ్ (ఆర్‌జెడి), టిఆర్ బాలు (డిఎంకె), సంజరు సింగ్ (ఆప్), సంజరు రౌత్, అరవింద్ సావంత్ (శివసేన), ఆనీరాజా (సిపిఐ), సుప్రియా సూలే (ఎన్‌సిపి), సాగరిక ఘోష్ (టిఎంసి), కెఎం మణి (కేరళ కాంగ్రెస్), ఎన్‌కె ప్రేమ్ చంద్రన్ (ఆర్ఎస్‌పి), ఇటి మొహ్మద్ బషీర్ (ఐయుఎంఎల్), కపిల్ సిబల్ (ఇండిపెండెంట్) పాల్గొన్నారు. ఎస్‌పి అధినేత అఖిలేష్ యాదవ్ వర్చువల్‌గా పాల్గొన్నారు.

# బాలికలదే హవా

మొదటి పేజీ తరువాయి

పైచేయి సాధించారు. 2026 ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాలను విద్యాశాఖమంత్రి నారా లోకేష్ ట్విట్టర్ వేదికగా బుధవారం విడుదల చేశారు. మొదటి సంవత్సరంలో 77శాతం, రెండవ సంవత్సరంలో 81శాతం ఉత్తీర్ణత నమోదయింది. 4,71,864 మంది తొలి ఏడాది పరీక్షలకు హాజరవ్వగా వీరిలో 3,61,526 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 4,46,537 మంది విద్యార్థులు హాజరు కాగా 3,59,816 మంది ఉత్తీర్ణులయ్యారు. మొదటి సంవత్సరంలో బాలికలు 81శాతం, బాలురు 72శాతం ఉత్తీర్ణత సాధించగా, ద్వితీయ సంవత్సరంలో బాలికలు 85శాతం, బాలురు 76శాతం ఉత్తీర్ణులయ్యారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో బాలుర కంటే బాలికలు 4శాతం అదనంగా ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరంలో 90శాతంతో ద్వితీయ సంవత్సరంలో 92శాతంతోనూ కృష్ణా జిల్లా మొదటి స్థానంలో నిలవగా, అన్నమయ్య జిల్లా ప్రథమ సంవత్సరంలో 62శాతం, ద్వితీయ సంవత్సరంలో 67శాతం సాధించి చివరి స్థానంలో నిలిచింది. గ్రూపుల వారీగా ప్రథమ సంవత్సరం విద్యార్థులు ఎంపిసిలో 77 శాతం, బైపిసి విద్యార్థులు 72, సిఇసి 50, హెచ్‌ఇసి 45, ఎంఇసి 88శాతం చొప్పున ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపిసి, బైపిసి 83శాతం, సిఇసి 63శాతం, హెచ్‌ఇసి 62శాతం, ఎంఇసి 81శాతం చొప్పున ఉత్తీర్ణులయ్యారుఒకేషనల్ లోఒకేషనల్ కోర్సుల్లో మొదటి సంవత్సరం విద్యార్థులు 61శాతం ఉత్తీర్ణత సాధించగా ద్వితీయ సంవత్సరంలో 74శాతం సాధించారు. ప్రథమ సంవత్సరంలో బాలికలు 71శాతం, బాలురు 49శాతం ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరంలో బాలికలు 83శాతం, బాలురు 62శాతం సాధించారు.సంక్షేమ హాస్టళ్ల విద్యార్థుల హఎఇంటర్ ఫలితాల్లో సంక్షేమ హాస్టళ్లు విద్యార్థులు హవా సాధించారు. అందరి కంటే బిసి సంక్షేమ హాస్టళ్లలో చదువుతున్న ప్రథమ సంవత్సరంలో 97శాతం, ద్వితీయ సంవత్సరంలో 94శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎపిఆర్‌జెసి విద్యార్థులు తొలి సంవత్స రంలో 92శాతం, ద్వితీయ సంవత్సరంలో 95శాతం సాధించారు. గిరిజన సంక్షేమ హాస్టళ్లల్లో చదువుతున్న ప్రథమ సంవత్సరం విద్యార్థులు 90శాతం, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 93శాతం సాధించారు. కెజిబివి తొలి సంవత్సరం విద్యార్థులు 84శాతం, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 87శాతం ఉత్తీర్ణుల య్యారు. సంక్షేమ హాస్టళ్లల్లో చదువుతున్న తొలి సంవత్సరం విద్యార్థులు 87శాతం, ద్వితీయ సంవ త్సరం విద్యార్థులు 94శాతం ఉత్తీర్ణత సాధించారు. మోడల్ స్కూల్‌లో తొలి సంవత్సరం విద్యార్థులు 75శాతం సాధించగా, ద్వితీయ సంవత్సరంలో 80శాతం ఉత్తీర్ణులయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రథమ సంవత్సరం విద్యార్థులు 54, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 68శాతం, ఎయిడెడ్‌లో తొలి సంవత్సరం విద్యార్థులు 46శాతం, ద్వితీయ సంవత్సరం 64శాతం సాధించారు. హైస్కూల్ ప్లస్‌లో తొలి సంవత్సరం 45శాతం ఉత్తీర్ణత కాగా, ద్వితీయ సంవత్సరం 57శాతంగా నమోదైంది. ప్రైవేట్ జూనియర్ కళాశాలలు తొలి సంవత్సరంలో 80% మంది విద్యార్థులు ద్వితీయ సంవత్సరంలో 82% మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారమే 21 నుంచి సప్లమెంటసప్లమెంటరీ పరీక్షల షెడ్యూల్‌ను ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి రంజిత్ బాషా విడుదల చేశారు. మే 21వ తేది నుంచి జూన్ 4వ తేది వరకు సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు జూన్ 7 నుంచి 11వ తేది వరకు, ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్ష జూన్ 5వ తేదిన, పర్యావరణ విద్య పరీక్ష జూన్ 6వ తేదిన నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ నెల 20 నుంచి 27వ తేదిలోపు పరీక్ష ఫీజును కళాశాలల్లో చెల్లించాలని తెలిపారు. పేపర్లతో నిమిత్తం లేకుండా సప్లమెంటరీకి హాజరయ్యే ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఫీజు రూ.600 చెల్లించాలని వెల్లడించారు. ప్రాక్టికల్స్‌కు హాజరయ్యే జనరల్, ఒకేషనల్ .విద్యార్థులు రూ.275లు చెల్లించాలని తెలిపారు. ఇంప్రూవ్‌మెంట్ పరీక్షకు హాజరయ్యేందుకు ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పేపర్లతో నిమిత్తం లేకుండా సాధారణ విద్యార్థులు రూ.1200, ఒకేషనల్ విద్యార్థులు రూ.600లు చెల్లించాలని వెల్లడించారు. అన్సర్ స్క్రిప్ట్ రివెరిఫికేషన్ కోసం రూ.1300లు, మార్కుల రి కౌంటింగ్ కోసం రూ.260లు విద్యార్థులు చెల్లించాలని తెలిపారు.

# తెదేపా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేశ్

మొదటి పేజీ తరువాయి

కో–ఆర్డినేటర్లు–10, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు–59, రాష్ట్ర కార్యదర్శులు– ఓ మండల పార్టీ అధ్యక్షురాలికి, ఓ క్లస్టర్ ఇన్చార్జికి నేరుగా పొలిట్ బ్యూరోలో చోటు కల్పిస్తూ సంచలన నిర్ణయం. పార్టీ అత్యున్నత స్థాయి కమిటీ పొలిట్ బ్యూరోలో చోటు దక్కించుకున్న గజపతినగరం మండల పార్టీ అధ్యక్షురాలు గంట్యాడ శ్రీదేవి, మంగళగిరి క్లస్టర్ ఇన్‌ఛార్జ్ గుత్తికొండ ధనుంజయ్. రాష్ట్ర కమిటీలోని 185 మందికి గానూ... 50 మంది మహిళలకు చోటు, పొలిట్ బ్యూరో, జాతీయ కమిటీల్లోనూ మహిళలకు సముచిత స్థానం జనాభా దామాషా పద్ధతిన, సామాజిక, ప్రాంతీయ సమీకరణాలు బేరీజు వేసుకుని కమిటీల కూరు 185 మంది రాష్ట్ర కమిటీ సభ్యుల్లో 122 మంది బడుగులకు స్థానం కల్పించిన తెదేఎ బీసీ–77, ఎస్సీ–25, ఎస్టీ–7, మైనార్టీ–13 మందికి రాష్ట్ర కమిటీలో చోట 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అన్ని కోణాల్లో విశ్లేషించి కమిటీల కూర్పు చేపట్టిన చంద్రబాబు

# జనగణనకు సర్వం సిద్ధం

అమరావతి : అతిపెద్ద గణాంక సేకరణ కార్యక్రమమైన జనగణన (2027) నిర్వహణకు రాష్ట్రంలో సర్వం సిద్ధం చేసినట్లు రాష్ట్ర జనగణన కార్యకలాపాల సంచాలకులు జె నివాస్ తెలిపారు. ఈ నెల 16 నుంచి మొదటి దశగా ఇళ్ల జాబితా, హౌసింగ్ సెన్సస్ ప్రారంభం కానుందని వెల్లడించారు. రాష్ట్ర సచివాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జి సురేష్ కుమార్ (పిఐబి డైరెక్టర్ విజయవాడ)తో కలిసి ఆయన వివరాలు వెల్లడించారు. జనగణన 2027 పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించబడుతూ, స్వీయ–గణన సదుపాయం కల్పించడం ప్రత్యేకతగా నిలుస్తుందని తెలిపారు. భారతదేశంలో జనగణన రాజ్యాంగబద్ధ కార్యక్రమమని, 1948 జనగణన చట్టం ప్రకారం నిర్వహిస్తారని, సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందని పేర్కొన్నారు. 2011లో చివరిసారిగా జనగణన నిర్వహించగా, 2027లో జరగబోయేది 16వది, స్వాతంత్ర్యం తర్వాత 8వదని వివరించారు. ఈ జనగణనను రెండు దశల్లో నిర్వహిస్తారని తెలిపారు. మొదటి దశలో హౌస్ లిస్టింగ్ ద్వారా గృహాల పరిస్థితులు, సౌకర్యాలు, ఆస్తులపై సమాచారం సేకరిస్తారు. రెండో దశలో పాపులేషన్ ఎన్యూమరేషన్ ద్వారా జనాభా, సామాజిక, ఆర్థిక వివరాలు, వలసలు, జనన వివరాలు నమోదు చేయబడతాయి. ఈ దశలోనే కులగణన కూడా చేపడతారని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో 28 జిల్లాలు, 669 మండలాలు, 83 ముఖ్య పట్టణాలు, 228 సెన్సస్ టౌన్లు, సుమారు 16,862 గ్రామాలు ఉన్నాయని తెలిపారు. ఈ పరిపాలనా నిర్మాణంతో జనగణన సమర్థవంతంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. స్వీయ–గణన ప్రక్రియ ఈ నెల 16 నుంచి 30 వరకు అందుబాటులో ఉండగా, వచ్చే నెల ఒకటి నుంచి 30 వరకు ఫీల్డ్ స్థాయిలో గణన చేపడతారన్నారు. ప్రజలు అధికారిక పోర్టల్ ద్వారా తమ వివరాలు నమోదు చేసి, పొందిన ఎస్ఇఐడిని ఎన్యూమరేటర్‌కు ఇవ్వాలని సూచించారు. హౌస్ లిస్టింగ్ దశలో 33 అంశాలపై సమాచారం సేకరిస్తారని తెలిపారు. గృహ నిర్మాణం, తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, వంట సదుపాయాలు, కుటుంబ సభ్యుల వివరాలు, ఆస్తులు వంటి అంశాలు ఇందులో ఉంటాయి. జనగణన (2027) కోసం రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత సన్నాహాలు పూర్తయ్యాయి. సుమారు 1.10 లక్షల ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. శిక్షణ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఈ సారి జనగణన ఆండ్రాయిడ్, ఐఓఎస్ యాప్‌ల ద్వారా నిర్వహిస్తూ.. 16 భాషల్లో అందుబాటులో ఉంటుంది. డేటా భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, అంతర్జాతీయ ప్రమాణాలతో సురక్షిత వ్యవస్థలను ఏర్పాటు చేసినట్లు నివాస్ తెలిపారు. జనగణన సమగ్ర, సాంకేతికత ఆధారిత కార్యక్రమమని, ప్రజలు స్వీయ–గణన ద్వారా లేదా ఎన్యూమరేటర్లకు సహకరించి ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## అంబేద్కర్ జీవితం భారతీయులందరికీ స్ఫూర్తిదాయకం

### మండల నాయకులు - మండల సురేష్,,, కరణం ఆదినారాయణ



ప్రజాస్వామ్యం/గజపతినగరం: మానవ హక్కులు , సమానత్వం కోసం పోరాటం చేసిన అంబేద్కర్ జీవితం భారతీయులందరికీ స్ఫూర్తిదాయకమని గజపతినగరం ఎస్సై కే.కిరణ్ కుమార్ నాయుడు అన్నారు మండలంలోని పురిటిపెంట గ్రామంలో గల రామచంద్రనగర్ కాలనీ లో , కాలనీ యూత్ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్.ఐ కిరణ్ కుమార్ నాయుడు , మండల నాయకులు మండల సురేష్ ,కరణం ఆదినారాయణ, టిడిపి క్లస్టర్ ఇంచార్జ వైకుంఠం ప్రదీప్ కుమార్, మండల, గ్రామ నాయకులు, గ్రామ పెద్దలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎస్సై కే.కిరణ్ కుమార్ నాయుడు మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం భారతీయులందరికీ అనుసరణీయం అన్నారు. అదేవిధం అంటరానితనం , కుల వివక్షను నిర్మూలించడం కోసం అంబేద్కర్ ఆయన జీవితాన్ని త్యాగం చేశారని కిరణ్ కుమార్ నాయుడు అన్నారు. అంబేద్కర్ త్యాగ ఫలితంగా భారతదేశ పౌరులందరం హక్కులు సాధించుకున్నాం అని ఆయన అన్నారు. యువత దేశానికి వెన్నెముక అని, అటువంటి యువత డ్రగ్స్ కి , మత్తు పానీయాలకు ,బెట్టింగులకు అలవాటు పడి తమ జీవితాలను బలి చేసుకోవద్దని అదేవిధంగా మితిమీరిన వేగంతో డ్రైవింగ్ చేసే ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల నాయకులు మండల సురేష్, కరణం ఆదినారాయణ, జడ్పిటిసి గార తౌడు , మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు, తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ వైకుంఠం ప్రదీప్ కుమార్ , గేదెల ఈశ్వరరావు , వైకాపా సీనియర్ నాయకులు పల్లి సంజీవరావు, బెల్లాన త్రినాధరావు,, గ్రామస్తుడు గొర్లి శ్రీనివాసరావు , గ్రామ పెద్దలు , గ్రామస్తులు , యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



### వైసిపి రాష్ట్ర ప్రచార విభాగం కార్యదర్శిగా

## జీరు వెంకటరెడ్డి నియామకం



భీమునిపట్నం ప్రజాస్వామ్యం మాజీ ముఖ్యమంత్రి వర్యులు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు ఆశీస్సులతో భీమిలి జోన్ రెండో వార్డ్ కి చెందిన జీరు వెంకటరెడ్డిని రాష్ట్ర ప్రచార విభాగం కార్యదర్శిగా నియమించిన సందర్భంగా బుధవారం రెండో వార్డ్ లో స్థానిక తిరుమల కళ్యాణ్ మండపంలో వార్డ్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పూలమాలతో, శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ వెంకట్ రెడ్డి పార్టీ కోసం చేసిన కృషిని తెలియజేశారు... ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బింగి హరికిరణ్ రెడ్డి, 2వ వార్డ్ ప్రధాన కార్యదర్శి చిప్పాడ వెంకటేష్, పీతల వెంకట అప్పారావు, మాజీ కౌన్సిలర్ చెట్ల ఎల్లయ్య రెడ్డి, పందిరి విజయకుమార్, వెంపాడ వెంకటరమణారెడ్డి, సీమల ప్రసన్న, అక్కరమాని కిరణ్, నీలాది రాము, కంచుబోయిన వెంకట్రావు, సీరపు శ్రీరాములు, ఉప్పాడ అప్పల రెడ్డి, చెట్ల ఎల్లయ్య రెడ్డి, నికిత మహేష్, దెక్కతి శ్రీనివాస్ రెడ్డి, చెట్ల శ్రీనివాస్ రెడ్డి, దేక్కత్ శ్రీనివాస్ రెడ్డి, నేదురి శ్రీను, మరగడ త్రినాథ్ రెడ్డి,చిల్ల సూరి నరసయ్య రెడ్డి,రౌతు రాము జీరు రాము,,చిల్ల రాము,శరగడ అప్పలసూరి, శీరపు హేమంత్, శరగడ శేఖర్, ఉప్పాడ దుర్గా ప్రసాద్, శరగడ వీరుబాబు, చిల్ల అప్పన్న, తదితరులు పాల్గొన్నారు

### జనగణన - 2027 నమోదు

## పారదర్శకంగా పక్కాగా నమోదు చేస్తాం

**జోనల్ కమిషనర్ ఎం విజయ్ కుమార్**



భీమునిపట్నం, ప్రజాస్వామ్యం మహా విశాఖ నగరపాలక సంస్థ జీవీఎంసీ భీమునిపట్నం జోన్ పరిధిలో జనగణన – 2027 పార దర్శకంగా, పక్కాగా నమోదు చేస్తామని జోనల్ కమిషనర్ ఎం. విజయ కుమార్ తెలిపారు. వినూత్న విధానాలు అమలు చేస్తు ముందు ఇళ్లగణన నిర్వహించి.. ఆ తర్వాత జనగణనకు శ్రీకారం చూడతామన్నారు. గతంలో ఎన్యుమరేటర్లు గడపగడపనకు వచ్చినప్పుడు ఇళ్లల్లో ఎవరూ లేకపోతే జనాభా లెక్కల్లో సరిగా నమోదులు జరిగేవి కావని, ఈ దఫా అంతర్జాలంలో వచ్చే లింకులో స్వీయ నమోదుకు కూడా అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. దీంతో పార దర్శకంగా, పక్కాగా నమోదు జరగనుందని అన్నారు. రెండు దఫాలుగా..: తొలుత వచ్చే మే 1 నుంచి 31వ తేదీ వరకు ఇళ్ల గణన చేపట్టనున్నారు. ఇందులో 34 ప్రశ్నలతో వివరాలను ఇంటింటా రాబడతారు. ఇదే ఇళ్లగణనకు సంబంధించి స్వీయ నమోదుకు ఈనెల 16 నుంచి 30వ తేదీ వరకు అంతర్జాలంలో లింకు అందు బాటులో ఉంచుతున్నారు. రెండో విడతగా 2027 ఫిబ్రవరిలో ఇళ్లతో సంబంధం లేకుండా జనగణన జరగనుంది. ఈ సందర్భంలో ఇళ్లు లేకుండా రోడ్డు మార్జిన్లు, బస్టాండ్లలో తలదాచుకునే వారి వివరాలను కూడా సేకరించి 2027 మార్చి 1న భారతదేశ జనాభా గణాంకాలు విడుదల కానున్నాయి.ఇళ్ల గణన స్వీయ నమోదును జాతీయ జనగణన పోర్టల్ »https://se.census.gov.in వెబ్సైట్, ఫోన్ యాప్ ద్వారా ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చని తెలియచేసారు.

### అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ ఎంపీపీ ఏచూరి లక్ష్మీనారాయణను పరామర్శించిన చిన్న శ్రీను



ఆనందపురం ప్రజాస్వామ్యం ఆనందపురం మండల మాజీ ఎంపీపీ ఏచూరి లక్ష్మీనారాయణ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న విజయనగరం జిల్లా జడ్పీ చైర్మన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) బుధవారం ఆనందపురం వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, అవసరమైన సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలోఆనందపురం ఎంపీపీ ప్రతినిధి మజ్జి వెంకటరావు జడ్పిటిసి కోరాడ వెంకట్రావు మండల పార్టీ అధ్యక్షులు బంక సత్యం ముసలి నాయుడు బోని అప్పలనాయుడు దాము బంక శ్రీను రాంబాబు శ్రీను జగన్ మహేష్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ - ఎస్ .రాంసుందర్ రెడ్డి

ప్రజాస్వామ్యం/కొత్తవలస, (విజయనగరం):

పేద ప్రజల ఆకలి తీర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం కొత్తవలస మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌ను జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి, ఎంపీ శ్రీ భరత్, ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారితో కలిసి బుధవారం ప్రారంభించారుఅన్న క్యాంటీన్‌ను ప్రారంభించిన అనంతరం, కలెక్టర్ స్వయంగా అక్కడే భోజనం చేశారు. ఆహార పదార్థాలను రుచి చూసి, నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్





మాట్లాడుతూ, సామాన్యులకు, నిరుపేదలకు తక్కువ ధరకే నాణ్యమైన, పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించడమే ఈ క్యాంటీన్ల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఆహార తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారుఎంపీ శ్రీ భరత్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని కూలీలకు, సామాన్య ప్రజలకు అన్నా క్యాంటీన్లు ఎంతో ఆసరాగా నిలుస్తాయన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఇటువంటి సంక్షేమ పథకాలు పేదరికాన్ని నిర్మూలించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా క్యాంటీన్ సేవలను సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా, మెరుగైన సౌకర్యాలతో ఈ కేంద్రం పనిచేయాలని ఆమె అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఇ.మురళి, మండల అధికారులు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

---- పలు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు.- ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు - టి.జానకి



ప్రజాస్వామ్యం / గజపతినగరం: మండలంలోని అనేక గ్రామాలలో గల అంగన్వాడీ కేంద్రాల్లో బుధవారం పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న గజపతినగరం ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ ఎస్.లింగాలవలస సెక్టార్ పర్యవేక్షకురాలు టి.జానకి గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 3–6 సంవత్సరాల వయసుగల పిల్లల తల్లులకు ఆట ఆధారిత విద్య పిల్లల సమగ్ర విద్య అభివృద్ధికి ఆటలు ఉపయోగం గూర్చి వివరించారు. జిన్నాం,తుమ్మికాపల్లి, పి.ఎస్.ఆర్.పురం ,సీతారాం పురం,మల్లునాయుడుపేట,ముచ్చర్ల గ్రామాలలో గల అంగన్వాడీ కార్యకర్తలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు లక్ష్మీ, తిరుపతమ్మ,జయలక్ష్మి, సుభాషిణినరసమ్మ, సన్యాసమ్మ,ఈశ్వరమ్మ, పద్మ, పాల్గొన్నారు.



## విలీనంపై సీఎందే తుదినిర్ణయం

**భీమిలి ఎమ్మెల్యే గంటా**

మధురవాడ ప్రజాస్వామ్యం భీమిలి రూరల్, ఆనందపురం, పద్మనాభం మండలాలను జీవీఎంసీలో విలీనం చేసే ప్రతిపాదన సీఎం దృష్టిలో ఉందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. 6 వ వార్డులోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మూడు మండలాలకు ఒక జిల్లా పరిషత్ ఏర్పాటు సాధ్యం కాదన్నారు. ఇప్పటికే భీమిలి మండలంలో సగం జీవీఎంసీలో కలిసిందని.. ఆనందపురం మండలాన్ని జీవీఎంసీలో భాగంగానే భావిస్తారని.. దూరంగా ఉన్న పద్మనాభం మండలం కూడా భోగాపురం ఎయిర్ పోర్టు మొదలయ్యాక పట్టణీకరణ సంతరించుకుంటుందని వివరించారు. మండలాల నాయకులందరూ విలీనానికి అనుకూలంగా ఏకగ్రీవ తీర్మానాలు చేశారన్నారు. 2011 సెన్సెస్ ప్రకారం జీవీఎంసీలో 3 మండలాల విలీనం సాధ్యపడదని, 2027 సెన్సెస్ తర్వాత ఆ ప్రక్రియకు అవకాశం ఉంటుందని అధికారులు అంటున్నారని తెలిపారు. ఈ ప్రతిపాదనలు సీఎంకు వివరించి



ఆయన సూచన మేరకు తుదినిర్ణయం తీసుకుంటామన్నారు. వార్డుల పునర్విభజనలో భీమిలి జోన్ లోని 4 వార్డుల సంఖ్య 5 కు, మధురవాడ జోన్ లోని 4 వార్డుల సంఖ్య 6 కు పెరుగుతోందని, అయితే హద్దుల విషయంలో అందరికీ ఆమోదయోగ్యమైన తుది నిర్ణయం ఉంటుందని గంటా చెప్పారు. కొమ్మాది వరకు నిర్మించనున్న మెట్రో ను ఆనందపురం మీదుగా భోగాపురం వరకు పొడిగించి, ఐటీ సెజ్ కు మెట్రో లైన్ వేస్తే గానీ ప్రాజెక్టుకు సార్థకత రాదన్నారు

## బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్




భీమునిపట్నం, ప్రజాస్వామ్యం భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బి. ఆర్. అంబేద్కర్ అని జీవి ఎంసీ 3 వ వార్డు టీడీపీ అధ్యక్షులు గొలగాని నరేంద్ర కుమార్ అన్నారు. అంబేద్కర్ 135 వ జయంతి ని పురస్కరించుకొని మూడవ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొలగాని నరేంద్ర కుమార్, ప్రధాన కార్యదర్శి కనకల అప్పలనాయుడు, డివిజన్ కమిటకూటమి నాయకులు ఆధ్వర్యంలో స్థానిక డైట్ కళాశాల వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయసాధన కు యువత ముందుకు సాగాలని అన్నారు. బిజెపి నాయకులు కంటూబుక్త రామానాయుడు మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప సంఘ సంస్కర్త, మహనీయుడు అని కొనియాడారు. జనసేన పార్టీ మూడవ వార్డు ప్రధాన కార్యదర్శి వాసుపల్లి అనిల్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మంచి న్యాయవాది, ఆర్థికవేత్త ఆయన వేసిన బాటలో మనమందరం నడవాలని అన్నారు. అనంతరం మాజీ కౌన్సిలర్ కుప్పిలి దుర్గ తనయుడు దళిత యువ నాయకులు కుప్పిలి వెంకటేష్ ఆధ్వర్యంలో రెల్లివీధిలో ఉన్న 50 మంది విద్యార్థులకు గొల్లగాని నరేంద్ర కుమార్ మరియు రాష్ట్ర నాగవంశం వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గాడు సన్యాసి నాయుడులఆర్థిక సహాయంతో స్టడీ మెటీరియల్ అందచేశారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు చురకల రమణ, అర్ధపాకల గుర్నాథరావు, పుక్కెళ్ల లక్ష్మీ కుమారి, సంకుర భుక్త జోగారావు, కంచర్ల కామేష్, వాడమొదల సత్యారావు, మహేష్ రెడ్డి, వియ్యపు పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో మన్యం మకుటం

### : రాష్ట్ర స్థాయిలో 3వ స్థానం

**ఇన్చార్జి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హర్షం**

**జిల్లా అధికారులను అభినందించిన మంత్రి**



ప్రజాస్వామ్యం/పార్వతీపురం, ఏప్రిల్ 15:ఇంటర్మీడియట్ ఫలితాల్లో పార్వతీపురం మన్యం జిల్లా అద్భుతమైన ప్రగతిని కనబరచడంపై రాష్ట్ర ఇన్చార్జి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హర్షం వ్యక్తం చేశారు. గతేడాది రాష్ట్ర స్థాయిలో 7వ స్థానంలో ఉన్న జిల్లా, ఈ ఏడాది 87 శాతం ఉత్తీర్ణతతో ఏకంగా 4వ స్థానానికి చేరుకోవడం గర్వకారణమని ఆయన కొనియాడారు. అభివృద్ధి చెందిన జిల్లాలతో పోటీపడి మన్యం జిల్లా టాప్–3లో నిలవడం ఇక్కడి విద్యా వ్యవస్థలో వచ్చిన మార్పుకు నిదర్శనమని ప్రశంసించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయం విద్యార్థుల కృషితో పాటు తల్లిదండ్రులు, బోధనా సిబ్బంది సమిష్టి కృషి వల్లే సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు.ఇంటర్ తర్వాత విద్యార్థులు సరైన కెరీర్ మార్గాన్ని ఎంచుకునేందుకు కలెక్టరేట్‌లో ప్రత్యేక కౌన్సెలింగ్ సెంటర్, హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయడంపై మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. తక్కువ మార్కులు వచ్చిన వారు అధైర్యపడకుండా ఇంప్రూవ్‌మెంట్ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా అధికార యంత్రాంగానికి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అభినందనలు తెలియజేశారు.

### ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో

## 4వ స్థానం సాధించడం ఆనందకరం

**-- మంత్రి గుమ్మిడి సంధ్యారాణి**



ప్రజాస్వామ్యం/సాలూరు ఏప్రిల్ 15: గతేడాది రాష్ట్ర స్థాయిలో 7వ స్థానంలో ఉన్న జిల్లా, ఈ ఏడాది 87% ఉత్తీర్ణతతో టాప్–4లో నిలవడం గర్వకారణంఅభివృద్ధి చెందిన జిల్లాలతో పోటీపడి మన్యం జిల్లా ఈ స్థాయికి చేరుకోవడం విద్యా వ్యవస్థలో వచ్చిన పురోగతికి నిదర్శనంఈ విజయానికి కృషి చేసిన విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులకు మంత్రి అభినందనలువిద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మంత్రి ఆకాంక్షఇంటర్ తర్వాత విద్యార్థులు సరైన కెరీర్ ఎంపిక చేసుకునేందుకు కలెక్టరేట్‌లో కౌన్సెలింగ్ సెంటర్, హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయడం అభినందనీయంతక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులు నిరాశ చెందకుండా ఇంప్రూవ్‌మెంట్ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని సూచన జిల్లా విద్యాశాఖ అధికారులు, పరిపాలన యంత్రాంగానికి ప్రత్యేక అభినందనలు తెలిపిన మంత్రి.

### జలధార కార్యక్రమంలో జిల్లాను

# ప్రథమ స్థానంలో నిలపాలి

**మండలంలో 800 చెరువుల అభివృద్ధే లక్ష్యం**

**నీటి వనరుల అభివృద్ధికి పక్కా ప్రణాళిక**

**జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి స్పష్టీకరణ**




ప్రజాస్వామ్యం/పార్వతీపురం, ఏప్రిల్ 15 : జిల్లాలోని జల వనరులను వినియోగించుకొని జలధార కార్యక్రమంలో రాష్ట్రస్థాయిలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి ఆకాంక్షించారు. ప్రతీ మండలంలో 800 చెరువులను గుర్తించి వాటిని అభివృద్ధి చేయడమే లక్ష్యమని కలెక్టర్ ఎంపీడీఓలకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలోని నీటి వనరులను పూర్తిగా వినియోగించుకుంటున్నామని, అలాగే వాటిని మరింత పెంపొందించి, నీటి భద్రతను బలోపేతం చేసే పనులను గ్రామ, మండల స్థాయిలో గుర్తించి ప్రతిపాదించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. జలధార – జలహారతి కార్యక్రమంపై బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నీటిపారుదల, పంచాయితీరాజ్, భూగర్భ జలవనరుల శాఖ, ఎంపీడీఓలతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో నీటి సంరక్షణ, చెరువుల పునరుద్ధరణ పనులపై జిల్లా కలెక్టర్ అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. ఉపాధి హామీ పథకం నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ, ప్రతి నీటి చుక్కను సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ?జిల్లాలోని సుమారు 6,000 చెరువులను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, అందులో ఇప్పటికే 2,600 చెరువులకు అనుమతులు మంజూరయ్యాయని తెలిపారు. చెరువుల్లో పూడిక చేరకుండా ప్రవేశ ద్వారం వద్ద 'సిల్ట్ ట్రాప్ పాండ్స్' నిర్మించాలని ఆదేశించారు. దీనివల్ల పైనుంచి వచ్చే మట్టి అక్కడే ఆగిపోతుందని, భవిష్యత్తులో డీసిల్టింగ్ పనులు సులభమవుతాయని వివరించారు. ?పంచాయతీల ఆర్థిక బలోపేతం కోసం ప్రతి చెరువులో లోటస్ పాండ్స్ ఏర్పాటు చేసి, మఖానా సాగును ప్రోత్సహించాలని నిర్ణయించారు. మొదటి విడతగా 135 చెరువులను ఎంపిక చేశామని, వీటి ద్వారా వచ్చే ఆదాయాన్ని వేలం ద్వారా పంచాయతీలకు జమ చేయాలని సూచించారు. ??జలధార కింద కట్టను బలోపేతం చేయడం, స్లూయిస్ మరమ్మతులు, మిగులు ఆనకట్ట మరమ్మతులు, ఫీడర్ ఛానెల్ పూడికతీత, ట్యాంక్ పూడికతీత, మళ్లింపు ఛానెల్‌లు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణం, సరిహద్దు కందకాలు కుంగిపోయిన గొయ్యిలు, వ్యవసాయ కందకాలు తవ్వడం మరియు కట్టలు కట్టడం, కాంటూర్ బండింగ్ కట్టలు, నిరంతర కాంటూర్ కందకాలు, స్టాగర్డ్ ట్రెంచ్‌లు, వదులుగా ఉన్న బండరాళ్ల నిర్మాణాలు, గాబియన్ నిర్మాణాలు వంటి వాటిపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. జిల్లాలోని సహజ సిద్ధమైన నీటి బుగ్గలను (ఊట బావులు) గుర్తించి, వాటిని పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ ప్రాంతాల్లో ?నైట్ క్యాంపింగ్ మరియు ట్రెకింగ్ సౌకర్యాల కల్పనతో పాటు ?పరిసరాల్లో మామిడి, చింత, రావి చెట్ల పెంపకం చేపట్టాలని అన్నారు. ?అర కిలోమీటరు పరిధిలో పచ్చదనం పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ?ప్రతి పొలం గట్టుపై కరివేపాకు, ఉసిరి, పూల మొక్కల పెంపకం ద్వారా రైతులకు అదనపు ఆదాయం కల్పించాలని అధికారులు సూచించారు. అలాగే, కాలువల నిర్వహణలో నాణ్యతను పరిశీలించేందుకు అవసరమైతే డ్రోన్లను వినియోగిస్తామని తెలిపారు. ?గ్రామాల్లో ఫామ్ పాండ్స్ ఏర్పాటు చేసి చేపల పెంపకాన్ని చేపట్టడం ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని, రైతులకు ఉపాధి దొరుకుతుందని తెలిపారు. ప్రతీ మండలంలో 800 చెరువులను గుర్తించి, అభివృద్ధి చేయాలని అన్నారు. గుర్తించిన పనుల వివరాలను మొబైల్ యాప్ ద్వారా వెంటనే అప్‌లోడ్ చేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఆదేశించారు. సాంకేతిక సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించుకుని, ఈరోజు రాత్రి లోపు డేటా అంతా ఆన్‌లైన్‌లో ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. చెరువుల పునరుద్ధరణ, కాలువల పూడికతీత, ఫీడర్ ఛానల్స్ మరియు చెక్ డ్యామ్‌ల మరమ్మతులు వంటి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఏఈలు, ఎం.పి.డి.ఓ.లు మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని ఈ సమావేశంలో దిశానిర్దేశం చేశారు. అలాగే, తేనెటీగల సంరక్షణ కోసం పూల మొక్కల పెంపకం చేపట్టాలని, 'సెమీ సర్కిల్ ట్రెంచ్' విధానంతో పచ్చదనాన్ని పెంచాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. నీటి వనరుల సమగ్ర అభివృద్ధితో పాటు, పర్యావరణ పరిరక్షణ మరియు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే ఈ ప్రాజెక్టుల ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ వెల్లడించారు. ఈ సమావేశంలో భూగర్భ జలవనరుల శాఖ, నీటిపారుదల శాఖ ఇంజినీరింగ్ అధికారులు, ఎంపీడీఓలు పాల్గొన్నారు.

### దేవపురం పాఠశాలలో

## గౌతమ బుద్ధుని విగ్రహావిష్కరణ

నందిగాం : నందిగామ మండలం దేవపురం గ్రామంలో గల పాఠశాల యందు గౌతమ్ బుద్ధుని విగ్రహావిష్కరణ స్కూల్ కమిటీ చైర్మన్ మండల బిజెపి అధ్యక్షుడు కామరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గౌతమ్ బుద్ధుని మానవాళికి తన బోధనల ద్వారా ఎన్నో మంచి విషయాలను తెలియజేశారని సమాజంలో జరుగుతున్న కుళ్లను చూసి వారం లేక తన రాజ్యాధికారిని కూడా వదులుకొని కుటుంబానికి దూరంగా జీవించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గణపతి ఉపాధ్యాయులు అపర్ణ విద్యార్థి తల్లిదండ్రులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీర్చడానికే అన్న క్యాంటీన్లు

**రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ శాఖామంత్రి --- కొండపల్లి శ్రీనివాస్**

**గజపతినగరంలో అన్న క్యాంటీన్, స్వచ్ఛ రథాలు ప్రారంభం**

ప్రజాస్వామ్యం /గజపతినగరం : పేద ప్రజల ఆకలిని తీర్చి, వారికి నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందించడానికే ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసిందని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై సాధికారతా సంబంధాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గజపతినగరం, దత్తిరాజేరు మండలాలకు చెందిన స్వచ్ఛ రథాలను గజపతినగరం గ్రంథాలయం వద్ద బుధవారం మంత్రి శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రి సమీపంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను కూడా మంత్రి ప్రారంభించారు. స్వయంగా ఆహార పదార్థాలను వడ్డించడమే కాకుండా, భోజనాన్ని రుచి చూసి, నాణ్యతను పరిశీలించారు ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 61 అన్నా క్యాంటీన్లను గౌరవ





ముఖ్యమంత్రి చేతులమీదుగా పునఃప్రారంభించడం జరిగిందని చెప్పారు. ఇందులో భాగంగా గజపతినగరం నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో కూడా ఒక అన్న క్యాంటీన్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. జిల్లాలో ఈ రోజు కొత్తవలస, గజపతినగరం చీపురుపల్లిలో ఈ క్యాంటీన్లను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఒక్కో అన్న క్యాంటీన్‌ను సుమారు రూ.61 లక్షల వ్యయంతో నిర్మించగా, జిల్లాలోని ఈ మూడు క్యాంటీన్ల కోసం మొత్తం రూ.1.83 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. పేద ప్రజలకు, పని నిమిత్తం పట్టణాలకు వచ్చే కూలీలకు కేవలం 5 రూపాయలకే నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. ముఖ్యంగా ఆసుపత్రులకు వచ్చే



రోగులు, వారి సహాయకులకు ఈ క్యాంటీన్లు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని, ప్రజలందరూ ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాల్లో పారిశుధ్యాన్ని మరింత మెరుగుపరచడానికి స్వచ్ఛరథాలు దోహదపడతాయని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఏ.ఎం.సి ఛైర్మన్ గోపాలరాజు, జనసేన రాష్ట్ర పిఎసి సభ్యురాలు పడాల అరుణ, డి.పి.ఓ మల్లికార్జునరావు, పబ్లిక్ హెల్త్ ఈ.ఈ జ్యోతి, , గంట్యాడ మాజీ ఎంపీపీ కొండపల్లి కొండలరావు, మండల పార్టీ అధ్యక్షులు కొండపల్లి భాస్కరావు తదితర కూటమి నాయకులు, మండల స్థాయి అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# టీడీపీ డైవర్షన్ రాజకీయాలపై చిన్న శ్రీను గారు ఫైర్

**-- భోగాపురం భూస్కాం, రైతులపై ఒత్తిళ్లపై ఆందోళన**




(ప్రజాస్వామ్యం) విజయనగరం, 15 ఏప్రిల్, 2026:లి

విజయనగరం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పత్రికా సమావేశం లిగౌరవ విజయనగరం జిల్లా జడ్పీ చైర్మన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) క్యాంప్ కార్యాలయంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా చిన్న శ్రీను గారు మాట్లాడుతూ, రాష్ట్ర రాజకీయాల్లో అసలు సమస్యలపై చర్చ జరగకుండా దారి మళ్లించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా "మావిగాన్" వంటి కీలక అంశాన్ని పక్కదారి పట్టించేందుకే మంత్రి అచ్చెన్నాయుడు గారు అనవసరంగా దశాబ్దాల క్రితం జరిగిన విషయాలను లేవనెత్తుతున్నారని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి గారి మరణాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం మళ్లీ ప్రస్తావించడం అత్యంత దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే అంశాలపై చర్చించకుండా, భావోద్వేగాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్యానికి హానికరమని అన్నారుటీడీపీ నాయకులు నాటి బొత్స సత్యనారాయణ గారి వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ పార్టీ కార్యాలయంలో ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం వెనుక ఉన్న ఉద్దేశం ప్రజలను తప్పుదారి పట్టించడమేనని చిన్న శ్రీను గారు విమర్శించారు. 15 సంవత్సరాల క్రితం జరిగిన సంఘటనలను ఇప్పుడు లేవనెత్తడం ప్రజలను మభ్యపెట్టే యత్నమేనని స్పష్టం చేశారు."మీరు గతంలో ఇతర నేతలపై మాట్లాడిన మాటలు ప్రజలకు తెలియవా?" అని ప్రశ్నించిన ఆయన, నాటి ఎన్టీఆర్ నుండి ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ వరకు టీడీపీ నాయకులు ఉపయోగించిన భాషను ప్రజలు మరచిపోలేదని తెలిపారు. అచ్చెన్నాయుడు గారు చేసిన "పార్టీ లేదూ, బొక్కా లేదూ" వంటి వ్యాఖ్యలు ఇప్పటికీ ప్రజల మదిలో ఉన్నాయని గుర్తుచేశారుఅదేవిధంగా పార్థసారధి, కన్నా లక్ష్మీనారాయణ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వంటి నాయకులు గతంలో చంద్రబాబు నాయుడు గారి గురించి చేసిన విమర్శలను కూడా ప్రజలు మరిచిపోలేరని అన్నారు. ఈ నేపథ్యంలో ఒక్కపక్ష



విమర్శలు చేయడం సరికాదని సూచించారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ పేరుతో పరిసర ప్రాంతాల్లో భారీ స్థాయిలో భూస్కాం జరుగుతోందని చిన్న శ్రీను గారు ఆరోపించారు. వివిధ ప్రాజెక్టుల పేరుతో రైతులను బెదిరించి, ఒత్తిడి తెచ్చి వారి భూములను లాక్కునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల హక్కులను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేశారుప్రస్తుత ప్రభుత్వంలో ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి ప్రాజెక్టులు అమలు అయ్యే పరిస్థితి కనిపించడం లేదని, ప్రచార కార్యక్రమాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శించారు. ప్రజల సమస్యలను పక్కనబెట్టి రాజకీయ లాభాల కోసం ఇలాంటి చర్యలు చేపట్టడం సరికాదని హెచ్చరించారు"ప్రజలు అన్నింటిని గమనిస్తున్నారని, తప్పుడు ప్రచారాలకు రాబోయే రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్పే పరిస్థితి వస్తుందని చిన్న శ్రీను గారు స్పష్టం చేశారు.'ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారువైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శులు శ్రీ కెవి సూర్యనారాయణ రాజు గారు, శ్రీ నెక్కల నాయుడు బాబు గారు, జిల్లా జనరల్ సెక్రటరీలు శ్రీ ఇప్పలి అనంత గారు, శ్రీ రవి కుమార్ గారు, శ్రీ నరసింహ మూర్తి గారు, జిల్లా ఆర్.టి.ఐ విభాగ అధ్యక్షులు శ్రీ అప్పాన సుబ్రహ్మణ్యం గారు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీ జై హింద్ కుమార్ గారు, భోగాపురం, గరివిడి మండల పార్టీ అధ్యక్షులు శ్రీ ఉప్పాడ సూర్యనారాయణ గారు, శ్రీ విశ్వేశ్వరరావు గారు, జిల్లా అధికార ప్రతినిధి శ్రీ కనకల రఘు గారు, జిల్లా పార్టీ ఆక్టివిటీ కార్యదర్శి శ్రీ పోలీసు కృష్ణ నాయుడు గారు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగోన్నతితో మరింత భాద్యతగా విధులు నిర్వహించాలి

**- విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,ఐపిఎస్**



(ప్రజాస్వామ్యం) విజయనగరం జిల్లా పోలీసుశాఖ సివిల్ విభాగంలో హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళుగా పని చేస్తున్న 21 మంది పోలీసు సిబ్బందికి ఎఎస్‌ఐలు మరియు హెడ్ కానిస్టేబుళ్ళగా ఉద్యోగోన్నతులను కల్పిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను సంబంధిత పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఏప్రిల్ 15న జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేసి, ఉద్యోగోన్నతులు పొందిన సిబ్బందికి జిల్లా ఎస్పీ స్వీట్స్ ను అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగోన్నతులు పొందిన ఎఎస్‌ఐలు, హెడ్ కానిస్టేబుళ్ళు జిల్లా ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసి, తమ ఆనందాన్ని, సంతోషాన్ని వ్యక్తం చేసి, జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారుజిల్లా ఎస్పీ శ్రీ ఎ.ఆర్.దామోదర్ గారు మాట్లాడుతూ – సుదీర్ఘకాలం పోలీస్ శాఖలో సేవలందించి ఉద్యోగోన్నతులు పొందినరుగురు ఎఎస్‌ఐలు, 15 మంది హెడ్ కానిస్టేబుళులను (మొత్తం 21మంది) జిల్లా ఎస్పీ అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. పోలీసు సిబ్బంది సంక్షేమంలో భాగంగా వారి సేవలు, క్రమశిక్షణ, పనితీరు మరియు సీనియారిటీ ఆధారంగా పదోన్నతులు ఇవ్వడం జరిగిందన్నారు. పోలీసుశాఖలో ఉన్నతమైన బాధ్యతలు నిర్వహించడానికి ఉద్యోగోన్నతితో అవకాశం లభిస్తుందన్నారు. ప్రజలకు సేవలందించడంలో మరింత భాధ్యతతో, నిబద్ధతతో పని చేయాలన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, అప్పగించిన భాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించి, జిల్లా పోలీసుశాఖకు మంచి పేరును తీసుకొని రావాలన్నారు. ఉద్యోగోన్నతి పొందిన వారికి ఖాళీలను బట్టి త్వరలో బదిలీలు చేస్తామన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సూచనల మేరకు జిల్లా పోలీస్ శాఖలో ఏర్పడిన ఖాళీలను ఎప్పటికప్పుడు అర్హతలను బట్టి ఉద్యోగోన్నతులు కల్పించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారుఉద్యోగోన్నతులు ఎఎస్ఐ కే.త్రినాధరావు మరియు హెడ్ కానిస్టేబులు సిహెచ్.శ్రీను మాట్లాడుతూ – జిల్లా పోలీసుశాఖలో ఇంత పెద్ద ఎత్తున ఒకేసారి ఉద్యోగోన్నతులు కల్పించడం చాలా సంతోషంగా ఉందన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు పోలీసుశాఖ పట్ల చూపిస్తున్న శ్రద్ధ మరువలేనిదని, ఈ పదోన్నతులు రావటానికి కారకులైన గౌరవ హోంశాఖామాత్యులు శ్రీమతి వంగలపూడి అనిత గారికి, గౌరవ రాష్ట్ర డిజిపి శ్రీ హరీష్ కుమార్ గుప్తా, ఐపిఎస్ గారికి, గౌరవ విశాఖపట్నం రేంజ్ ఐజిపి శ్రీ గోపీనాథ్ జట్టి, ఐపిన్ గారికి మరియు విజయనగరం జిల్లా ఎస్పీ శ్రీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్ గారికి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, డిపిఒ ఎఓ పి.శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ వెంకటలక్ష్మి, జూనియర్ సహాయకురాలు చాముండేశ్వరి, డిఎస్పీలు ఆర్.గోవిందరావు, ఎస్.రాఘవులు, ఎం.వీరకుమార్, పలువురు సిఐలు, ఎస్ఐలు, జిల్లా పోలీస్ శాఖ అర్వక్ ప్రెసిడెంట్ కే.శ్రీనివాసరావు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### క్లస్టర్ ఇంచార్జ్

## "వైకుంఠం" కి వినతి పత్రం

**సమస్యలను పరిష్కరించడం కోసం కృషి చేస్తా.**

**టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ - "వైకుంఠం"**



ప్రజాస్వామ్యం / గజపతినగరం: మండలంలోని పురిటిపెంట గ్రామంలో గల రామచంద్ర నగర్ కాలనీలో రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ వైకుంఠం ప్రదీప్ కుమార్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైకుంఠం మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరచిన అంశాల వలన దళిత ,,గిరిజన ,,పేద విద్యార్థులకు , విద్య అందుబాటులోకి వచ్చిందని అన్నారు. అదే విధంగా రాజ్యాంగంలో కల్పించిన అవకాశాలను వినియోగించుకొని భారతీయులందరూ అభివృద్ధి పథంలో సాగాలని వైకుంఠం ఆకాంక్షించారుఅనంతరం కాలనీ యువత కాలనీలో గల సమస్యల గురించి క్లస్టర్ ఇంచార్జ్ ప్రదీప్ కు విన్నవించుకున్నారు. ముఖ్యంగా కాలనీలో విద్యుత్ వైర్లు, 11 కె.వి సమస్య, పూర్తిగా శిథిలమైన కమ్యూనిటీ హాల్ స్థితిని వివరిస్తూ వైకుంఠం ప్రదీప్ కుమార్ కు యువత వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం స్వీకరించిన వైకుంఠం వినతిపత్రంలోని అంశాలను పరిశీలించి సమస్యను పరిష్కరించడం కోసం సాధ్యమైనంత వరకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గేదెల ఈశ్వరరావు (పండు) , గొర్లి శ్రీనివాసరావు , కాలనీ యువత, కాలనీవాసులు పాల్గొన్నారు.

### నందిగాం శాఖ గ్రంథాలయాన్ని సందర్శించిన చైర్మన్ విట్టల్



నందిగాం : నందిగాం శాఖ గ్రంథాలయానికి జిల్లా గ్రంధాలయ చైర్మన్ పీరికట్ల విట్టల్ బుధవారం సందర్శించారు. స్థానికంగా గ్రంథాలయంలో పుస్తకాలను కంప్యూటర్లు పనితీరును శాఖ గ్రంథాలయ అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గడచిన ప్రభుత్వం గ్రంథాలయాలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక గాడి వస్తుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి కేంద్రమంత్రి సహకారంతో లోకేష్ రామ్మోహన్ నాయుడు కొన్ని గ్రంథాలు పూర్తి చేయగలుగుతున్నామని ఈ మధ్యకాలంలో ఉద్యోగులకి పెన్షనర్లకి జీతాలు పెన్షన్ ఇవ్వడంలో కొంత జాప్యం జరిగిన మాట వాస్తవమేనని ఇదే విషయాన్ని కార్యదర్శి తో మాట్లాడడం జరిగిందని నాలుగు నెలల పెన్షన్ ఉద్యోగుల జీతాలకు పెన్షనర్లకే నెలకు 18 లక్షలు ఇవ్వాల్సి ఉందని అలాగే స్వీపర్లకు ఉద్యోగాలకు కూడా త్వరలోనే నిధులు విడుదల చేస్తామని ఇదే విషయం రాష్ట్రంలో ఉన్న అంతమంది చైర్మన్ తో మాట్లాడి సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లామని ఈనెల 22వ తారీఖున జిల్లా పరిషత్ సర్వ సమావేశంలో కూడా పంచాయతీని రావలసిన లైబ్రరీ ఎనిమిది శాతం గూర్చి తెలియజేస్తామని అన్నారు.

EDITED PRINTED, PUBLISHED AND OWNED BY M. SIVAKUMAR, PRAJA SWAMYAM TELUGU DAILY, PLOT NO 138 PAVANI NAGAR, CANTONMENT, VIZIANAGARAM-535003. (AP) PRINTED AT JAYAM GRAPHICS, OFF-SET-PRINTERS, PLOT NO. 138, PAVANI NAGAR, CANTONMENT. VIZIANAGARAM 535003, (AP) Cell 97032 07611, E-mail pldnewsvzm@gmail.com. RNI No. APTEL/2008/24928 Poster Regd. No. VZM/22/2020-2022